

# నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు ఆసుపత్రికి ఎన్‌టీఆర్ వైద్య సేవ నిలుపుదల

★ **10 ఆసుపత్రులపై జరిమానాలు**
★ **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 2**


జిల్లా కలెక్టరేట్‌లో డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా పథకం జిల్లా క్రమశిక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ––డీడీసీ) 7వ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

ఈ సమావేశంలో 31 ఎంపానెల్డ్ ఆసుపత్రులకు సంబంధించిన 132 ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించారు. విచారణలో నిర్ధారించిన ఉల్లంఘనల ఆధారంగా 10 ఆసుపత్రులపై ఆర్థిక జరిమానాలు విధించారు. మరో మూడు కేసులను తిరిగి ధృవీకరణ కోసం సంబంధిత అధికారులకు అప్పగించారు.

వైద్య సేవలను అందించ డంలో వైఫల్యం, నిబంధనల ఉల్లంఘన కారణంగా ఒక ప్రైవేటు ఆసుపత్రికి డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా పథకం కింద సేవలను మూడు నెలల పాటు నిలుపుదల చేయాలని జిల్లా క్రమశిక్షణ కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా పథకం కింద సేవలు అందించే అన్ని ఎంపానెల్డ్ ఆసుపత్రులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. లబ్ధిదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు వసూలు చేయరాదని, నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం లేదా నిబంధనల ఉల్లంఘనను ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా భవిష్యత్తులో కూడా తనిఖీలు కొనసాగిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య సేవా కో ఆర్డినేటర్ పి. ప్రియాంక, ఇతర వైద్య సిబ్బంది, ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రి ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# శ్రీరంగపట్నం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..





**కోరుకొండ, పెన్ పవర్, జూలై 2:** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) కోరుకొండ మండల కార్యదర్శి సూరిశెట్టి భాస్కర్ తండ్రి స్వర్గీయ సూరిశెట్టి భద్రం (ఫొటోలు భద్రం) వర్ధంతి సందర్భంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజమండ్రికి చెందిన సన్ స్టార్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ఎముకుల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్సీ కార్తీక్,గైనకాలజీస్ట్ డాక్టర్ కె భాగ్యప్రీతి,ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ పర్వీన లు వైద్య సేవలందించారు. ఈ శిబిరంలో సుమారు 150మందికి బీపీ, షుగర్,ఈసీజీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ మండల అధ్యక్షులు కుంచే వినోద్,కోశాధికారి బీహెచ్ శివకువమార్, సహాయ కార్యదర్శి తగరంపూడి వెంకటేశ్వరరావు, పేరారపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీరామ్‌జీతో ఉపాధి కూలీలకు పెరిగిన వేతనాలు



**పెన్ పవర్ ఉంగుటూరు । జూలై 02**

ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీరామ్‌జీ నూతన విధానంతో ఉపాధి హామీ కూలీల రోజువారీ వేతనాలు పెరిగాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు.

గురువారం ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో నిర్వహించిన వీబీజీరామ్‌జీ లాంచింగ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో జి. రాజ్ మనోజ్ మాట్లాడుతూ, ఉంగుటూరు మండలంలోని జాబ్ కార్డుదారులకు రోజువారీ వేతనం రూ.307 నుంచి రూ.312కు పెరిగిందన్నారు. ఈ కొత్త విధానంతో పనుల్లో మరింత పారదర్శకత, నాణ్యత పెరగడంతో పాటు గ్రామీణ అభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు.

వీబీజీరామ్‌జీ కింద మొత్తం 318 పనులను గుర్తించి, వాటిని నాలుగు విభాగాలుగా విభజించారని, గ్రామాల స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల జ్యోతి, ఏపీవో రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏలు) తదితరులు పాల్గొన్నారు.

# వి.బి.జి.రాంజీ(వికసిత్ భారత్)పనులు ప్రారంభం



★ **ఎం.పి.పి.కారంలక్ష్మీ,జడ్పీటీసీ వాళ్లరంగారెడ్డి,**
★ **టిడిపి,జనసేన,బి.జె.పి.పార్టీలనాయకులు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.2**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో కొత్తగాతీసుకువచ్చిన వి.బి.జి.రాంజీ(వికసిత్ భారత్)ను మండలంలోని రేఖపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద గురువారం మండలఎం.పీ.పీ.కారం లక్ష్మీ,మండల జడ్పీటీసీవాళ్ల రంగారెడ్డి,ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల జడ్పీటీసీవాళ్ల రంగా రెడ్డి,మాట్లాడుతూ ప్రతి జాబ్,కార్డుదారుడుకు125 రోజులు పనికల్పించడం జరుగుతుందని,పని అడిగిన ప్రతి ఒక్కరికి15 రోజులలోపనులు కల్పించడం జరుగు తుందని,ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,మండల ప్రజలనుకోరారు. కేంద్రరాష్ట్ర ప్ర భుత్వాలు60:40 నిష్పత్తిలో చెల్లించడం జరుగుతుంద ని,తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్, జనసేనపార్టీ అధ్య క్షులు ములకాల సాయికృష్ణ,బిజెపిఅధ్యక్షులు ముత్యాల రాంబా బు,బీరక సూర్యప్రకాష్,రావు,బాగుల ప్రమీలరాణి అంజి, తదితరులు పాల్గొన్నారు.

# తాగడానికి నీళ్లు ఉన్న డబ్బా పట్టుకుని బయటికి వెళ్లాల్సిందే..




**కోరుకొండ, పెన్ పవర్, జూలై 2:** తాగడానికి నీళ్లు లేక కొన్ని గ్రామాలు ఇబ్బంది పడుతుంటారు కానీ కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో ఆరో వాటర్ ప్లాంట్ శబ్దం చేశారు కానీ ఇప్పటికీ కూడా రిబ్బన్ కటింగ్ అవ్వకపోవడంతో నీళ్లు ఇవ్వడం లేదు. గ్రామ ప్రజలు బయటికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవలసిన అవసరం వస్తుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ కు భారీ ప్రచారం చేశారు కానీ ఇప్పటికీ కూడా ఓపెన్ చేయలేదు. ఓపెనింగ్ అవకుండానే మరుగుపడే అవకాశం వచ్చిందేమో అని ఇప్పటికే ప్రజలు సత్యసాయిబాబా వాటర్ కి అలవాటు పడి ఉన్నారు. అరకోరా వస్తున్న సత్యసాయి బాబు తాగలేక ప్రజలు బయట ఆరో ప్లాంట్ వద్ద వాటర్ కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు వాటర్ ప్లాంట్ ఓపెన్ చేస్తారని ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వికసిత్ భారత్ రోజ్‌గార్ మిషన్ (గ్రామీణ) ప్రారంభం

**కలెక్టర్ కీర్తి చేకూరి...**

**రాజమహేంద్రవరం పెన్ పవర్ జూలై 2:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్––గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)' కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని గురువారం బొమ్మూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు తెలిపారు.

రోజువారీ కూలీ నేడు రూ.312కు పెరిగిందని, గ్రామీణ ప్రజలకు స్థిరమైన జీవనోపాధి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గత పథకంతో పోలిస్తే విబి జి రామ్ లో పలు కీలక సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. పని కోరిన 15 రోజులలోపు పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి, వేతనాలు 15 రోజుల్లో చెల్లించకపోతే ఆలస్య పరిహారం చెల్లించే నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు కూలీల కొరత రాకుండా 60 రోజుల పని విరామం ప్రకటించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న లేబర్ బడ్జెట్ విధానానికి బదులుగా నార్మేటివ్ అలొకేషన్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వనరుల కేటాయింపు శాస్త్రీయంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

సాధారణ జాబ్ కార్డుల స్థానంలో గ్రామీణ రోజ్‌గార్ హామీ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలు, వికలాంగులు, 60 సం.లు పైబడిన వారు, బంధిత కార్మికత్వం నుంచి విముక్తి పొందిన వారు, సున్నితమైన గిరిజన తెగలు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ప్రత్యేక రంగుల్లో కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు.

గోడప్రతులను, బుక్ లెట్ ను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి మజ్జి పద్మావతి, ఎపిడి రామ్ ప్రసాద్, ఎంపిడివో సిహెచ్ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, యడ్ల మహేష్ వల్లూరి శ్రీరామ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

